# క్షమించు నేస్తమా!



- మంజరి

# క్షమించు నేస్తమా!

– మంజరి

కనుచూపు మేర నిర్మానుష్యంగాను, నిశ్శబ్దంగాను ఉంది.

అంతవరకూ తన ప్రతాపం చూపిన సూర్యుడు ఆకాశంలో ఓ అంచుకి చేరుకున్నాడు. సన్నగా మొదలైన గాలి క్రమంగా పెద్దదవుతోంది. మరికాసేపట్లో అది చలిగాలిగా రూపాంతరం చెందుతుంది. ఎదురుగా ఇసుకబస్తాలు, మట్టితో నిర్మించిన పైకప్పు ఉన్నా సరే గాలి చల్లదనాన్ని మోసుకొచ్చి గజగజా వణికిస్తుంది.

సాయంకాలం అయిదు నుండి ఇరవై నాలుగు గంటల పాటు అక్కడ ఉండాలి. శత్రువులు సరిహద్దు దాటి చొరబడకుండా చూడాలి. డ్యూటీలో ఏమాత్రం ఏమరపాటు ప్రదర్శించినా ప్లటూన్ ఉనికి ప్రమాదంలో పడుతుంది. అంతేకాదు, ఒక మనిషి నిర్లక్ష్యంవల్ల కొందరు సైనికులు ప్రాణాలు కోల్పోతారు.

అందుకే బైనాక్యులర్‌తో జాగ్రత్తగా పరిసరాల్ని గమనిస్తున్నాడు ప్రవీణ్.

ఢిల్లీ రాజ్ రైఫిల్స్‌లో ట్రైనింగ్ పూర్తయ్యాక రెజిమెంట్‌లో రిపోర్టుచేసి అల్ఫా కంపెనీకి ఎలాట్ అయ్యాడతను. అప్పటికి అల్ఫా కంపెనీ కార్గిల్ యుద్ధం అనంతరం, ఆ ప్రాంతాన్ని శుత్రువులు తిరిగి ఆక్రమించుకోకుండా విధులు నిర్వర్తిస్తోంది.

మేజర్ ఇన్‌ఛార్జ్‌గా ఉండే అల్ఫా కంపెనీ పది కిలోమీటర్ల దూరంలో సురక్షిత ప్రాంతంలో ఉంది. నాలుగు కిలోమీటర్ల దూరంలో సెకండ్ లెఫ్టినెంట్ ఆధ్వర్యంలో ప్లటూన్ ఉంటే అత్యంత ప్రమాదకరమైన మొదటి రక్షణ ట్రూపు చూసుకుంటుంది.

ఈ రక్షణ వలయాన్ని ఛేదిస్తే తప్ప కంపెనీ సమీపానికి చేరుకోవడం సాధ్యం కాదు. సరిహద్దు ప్రాంతంలో తమకి కేటాయించిన రక్షణలో నిమగ్నమైన సిబ్బంది అవసరాలు చూసుకుంటుంది కంపెనీలోని హెడ్ క్వార్టర్ సెక్షన్.

ఆహారం, ఆయుధ సామాగ్రి, ఇళ్ళ దగ్గర నుంచి వచ్చే ఉత్తరాలు కంపెనీ హెడ్ క్వార్టర్ సిబ్బందికి అందుతాయి. మనుషులు వెళ్ళలేని ప్రాంతాలకు కచ్చర్ ద్వారా పంపుతాను. కచ్చర్ అంటే గాడిదకి, గుర్రానికి మధ్య ఉండే ప్రాణి.

ప్రవీణ్ బైనాక్యులర్ దించి, మౌంట్ చేసిన శక్తివంతమైన మిషన్ గన్ పక్కన ఉంచాడు.

లాంచ్‌నాయక్ జోగేందర్ సింగ్ మగ్గుతో బ్లాక్ టీ తెచ్చి ప్రవీణ్‌కి అందించి అడిగాడు.

“ఎలా ఉంది మొదటి డ్యూటి అనుభవం?”

“థ్రిల్లింగ్‌గా…” ఉత్సాహంగా చెప్పాడు ప్రవీణ్.

“కార్గిల్ పోరులో కెప్టెన్ విక్రమ్ బాత్ర ఇక్కడే ప్రాణాలు అర్పించాడు…”

రెండో గుటక టీ తాగబోతున్న ప్రవీణ్ ఆ పని ఆపి ఆసక్తిగా జోగేందర్ సింగ్‌ని చూస్తు చెవులు రిక్కించాడు.

“మన బంకర్‌కి ఎడమ పక్కన ఉన్న కొండనే పీక్ ట్వంటీ టూ అంటారు. దానిని శత్రువు నుంచి స్వాధీనం చేసుకునే బాధ్యతని చేపట్టాడు విక్రమ్ బాత్ర.

తన ఆక్రమిత ప్రాంతాన్ని రక్షించుకోవడానికి శత్రువు తీవ్రంగా పోరాడుతున్నాడు. ఆ రాత్రంతా పోరు ముమ్మరంగా సాగింది. మూడు పక్కల నుండి తన బలగాలతో దాడిచేయించాడు బాత్ర. నాలుగో వైపు శత్రువు పారిపోవడానికి అవకాశం కల్పించి, కొంత దూరంలో తన జవాన్లతో ఆంబుషింగ్ ఏర్పాటుచేసాడు. నిర్విరామంగా కాల్పులు జరిపితే కొండమీద స్థావరం ఏర్పాటుచేసుకున్న శత్రువు ఆయుధనిల్వలు తరగి బలహీనపడతాయి. అప్పుడు పారిపోవడం ఒక్కటే మార్గం.

అద్భుతమైన యుద్ధతంత్ర మది.

మరొక రోజు ఓపికపడితే శత్రు నిర్మూలన జరిగేఉండేది. కాని తెల్లవారాక చూస్తే ఓ సైనికుడు తక్కువయ్యాడు…” ఆగాడు జోగేందర్ సింగ్.

“ఏమయ్యాడు?” ఉలిక్కిపడి ప్రశ్నించాడు ప్రవీణ్.

జోగేందర్ సింగ్ తిరిగి చెప్పసాగాడు.

“బంకర్‌కి రెండువందల గజాల దూరంలో నేలమీద పడున్నాడతను. తొడలోంచి తూటా దూసుకుపోవడంతో పడిపోయాడని ప్రాణాలతో ఉన్నాడని అర్ధమయింది. బంకర్‌కి తీసుకొచ్చి ఫస్ట్ ఎయిడ్ చేసి హెడ్ క్వార్టర్‌కి పంపితే బతుకుతాడు. అయితే అది పగలు కాబట్టి బంకర్ నుంచి కాలు బయట పెట్టిన మరుక్షణం శత్రువులు పైనుంచి కాలుస్తారు. ఆ జవానుని తీసుకురావడానికి కొంతమంది

సిద్ధపడినా, సబార్డినేట్‌ని రక్షించడం తన భాద్యతని చెప్పి బాత్ర అందుకు పూనుకున్నాడు. లైనింగ్ పొజిషన్‌లో ఆ సైనికుడు దగ్గరకు చేరుకున్నాడు. సైనికులు కవరింగ్ ఫైర్ ఓపెన్‌చేసారు.

ఆ సైనికుడ్ని బంకర్‌లోకి చేర్చి తను నేలకూలి ప్రాణాలు వదిలాడు కెప్టెన్ విక్రమ్ బాత్ర"

కాసేపు నిశ్శబ్దంగా ఉండిపోయాడు ప్రవీణ్. కార్గిల్ యుద్ధం జరుగుతున్నప్పుడు స్కూల్లో చదువుకుంటున్నాడతను. కెప్టెన్ బాత్ర గురించి మొదటిసారి వినడంతో అతని కళ్లు చెమ్మగిల్లాయి.

"కెప్టెన్‌కి తూటా తగిలిందా?" బాధగా అడిగాడు ప్రవీణ్.

"తూటా కాదు... వీపంతా జల్లెడలా మారిపోయింది"

"మై గాడ్..." అని, బైనాక్యులర్ అందుకున్నాడు ప్రవీణ్. చుట్టూ పరిశీలనగా చూసాక అడిగాడు.

"ఆ సైనికుడ్ని రక్షించే సమయంలో కెప్టెన్ బాత్ర మానసిక స్థితి ఎలా ఉండి ఉంటుందని మీ ఆలోచన?"

యుద్ధరంగంలో ఉన్నవాడి ఆలోచన దేశ రక్షణ అన్నది ఒక్కటే. దాని నుండి తప్పుకోవాలని చూసేవాడు దేశద్రోహి కింద లెక్క. తన బాధ్యతని సక్రమంగా పూర్తిచేసే క్రమంలో బాత్ర ప్రాణాలు కోల్పోయాడు. నిజానికి అతను ఆ సిపాయిని రక్షించడానికి వెళ్ళకపోయినా అడిగేవారు లేరు..."

సాధారణంగా ట్రైనింగ్ పూర్తిచేసుకుని వచ్చిన సిపాయిల్ని సీనియర్లతో డ్యూటీకి పంపుతారు. వ్యక్తిగత విషయాలు తెలుసుకోవడంతో ప్రారంభమైన సంభాషణ ఆ తరువాత యుద్ధరంగంలో పోరాడిన వారివైపు మళ్లుతుంది. దీనివల్ల మనసు మూలల్లో ఉన్న జంకు తొలగిపోతుంది. అంతేకాకుండా తమ జీవితం దేశరక్షణకి అంకితమనే భావం గుండెల్లో బలంగా నాటుకుపోతుంది. చాలామందికి తెలియదు. అది కూడా ట్రైనింగ్‌లో ఓ భాగమని.

గ్రౌండ్‌లో ట్రైనింగ్ ఫిజికల్‌గా, టెక్నికల్‌గా ఉంటుంది. ఆ తరువాత ప్రాక్టికల్ ట్రైనింగ్ మొదలవుతుంది. ఈ పనిని సీనియర్లు చాకచక్యంగా చేసి సంపూర్ణ సైనికునిగా తీర్చిదిద్దుతారు. అక్కడ సీనియర్, జూనియర్ సంబంధం గురుశిష్యుల సంబంధం. అందులో భాగంగానే ఇద్దరు జూనియర్లని జోగేందర్ సింగ్‌కి అప్పగించారు.

ఇద్దరిలో మొదటివాడు ప్రవీణ్ అయితే రెండోవాడు అర్జున్.

అదే సమయంలో భూమి కింద నున్న స్థావరం నుంచి బంకర్‌లోకి మిషన్ గన్‌తో వచ్చాడు అర్జున్. జోగేందర్ సింగ్ వైపు నవ్వుతూ చూసి రెండో పోష్టులో గన్ మౌంట్ చేసాడు. బైనాక్యులర్ అందుకుని పరిసరాలు పరిశీలించి అన్నాడు.

"ఈ వాతావరణంలో శత్రువు కూడా కాలు కదపలేడు..."

తల అడ్డంగా ఊపాడు జోగేందర్ సింగ్.

"శత్రువు ఉపయోగించుకునేది ఇలాంటి వాతావరణాన్నే. గతంలో ఇక్కడ ఆర్మీ పోష్టు లేనప్పుడు యధేచ్ఛగా చొరబడేవారు. ఆ విధంగానే కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించింది. అలాంటి చొరబాటు ప్రాంతాన్ని గుర్తించి కొత్తగా పోష్టులు ఏర్పాటుచేసింది ఆర్మీ. ఇక్కడ మనం ఆరు నెలలు ఉంటాం. ఆ తరువాత రిఫ్రెషన్‌కోసం హెడ్ క్వార్టర్‌కి వెళతాం..."

"కార్గిల్ యుద్ధంలో చనిపోయిన పాక్ సైనికులకు ఆ దేశం అత్యుత్తమ పురస్కారాలు అందజేసిందట..." ప్రవీణ్ అన్నాడు.

వాళ్లు మాట్లాడుకుంటున్నా తమ దృష్టిని మాత్రం ఎదురుగా ఉన్న ప్రాంతంమీద కేంద్రీకరించారు. అవతలపక్క శత్రు స్థావరంలోని సైనికులు కూడా ఇటే చూస్తుంటారని వాళ్ళకి తెలుసు.

"తప్పేముంది... వాళ్లు కూడా తమ దేశం తరఫున పోరాడి మరణించినవారే. అది మనకి తప్పయితే, వారికి ఒప్పు..."

అర్జున్ అన్నాడు.

"ఏ సైనికుడైనా తన దేశంకోసం ప్రాణాలు అర్పించడం అనేది గర్వకారణం..."

జోగేందర్ సింగ్ మెచ్చుకోలుగా చూస్తే, అంగీకరిస్తున్నట్లు తలూపాడు ప్రవీణ్.

## 2

హెడ్ పోస్టాఫీస్ కౌంటర్ నుంచి కవర్లు, చిల్లర తీసుకుని క్యూ నుంచి బయటకొచ్చింది శ్రీలత. వాటిని బ్యాగులో వేసుకుంటున్నప్పుడు గమనించించి, చిల్లరలోని కొత్త రూపాయి నాణెం.

ఆమె కళ్లు ఒక్కసారిగా మెరిసాయి. ఆ నాణెం పైకెత్తి పట్టుకుని పరీక్షించింది. గతంలోని నాణెం కన్నా చిన్నగా ఉండి మెరుస్తోంది. పోస్టాఫీసు నుంచి రోడ్డుమీదకొచ్చి నిలబడింది.

పూలు, అన్నయ్యకి స్వెటర్ అల్లడానికి ఊలు కొనాలి. ఒకదానికోసం ఎడమపక్కకి, ఇంకోదానికి కుడిపక్కకి వెళ్లాలి. ముందు ఎటు వెళ్లాలనే సందేహంతో అలాగే నిలబడింది. చేతిలోని కొత్త రూపాయి నాణెం గాలిలోకి ఎగరేసి కుడిచేత్తో పట్టుకుని చూసింది.

ఊలే!

నెమ్మదిగా నడకసాగింది కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి వైపు.

"నీకు పిచ్చి ఇంకా పోలేదా?"

చప్పున వెనక్కి తిరిగింది శ్రీలత. ఆమె ముఖం సంతోషంతో విప్పారింది. డిగ్రీ మొదటి సంవత్సరం వరకూ తనతో చదివిన ప్రియ. సంవత్సరం క్రితం పెళ్ళిచేసుకుని హైదరాబాద్ వెళ్లిపోయింది.

"ఎప్పుడొచ్చావే..." ఉత్సాహంగా అడిగింది.

"ఉదయం గోదావరికి... అది సరే ఆలా రోడ్డుకి అడ్డంగా నిలబడి బొమ్మా, బొరుసు వేస్తే చూసేవాళ్లు ఏమనుకుంటారే?"

చిన్నప్పటి అలవాటు తనింకా కంటిన్యూ చేస్తున్న విషయం స్నేహితురాలు గుర్తుచేసేసరికి సిగ్గు ముంచుకొచ్చింది శ్రీలతకి.

"ఎన్నాళ్ళుంటావే?" తేరుకొని అడిగింది.

"ఆదివారం వరకూ ఉంటాను..."

"పద... ముందు ఊలు కొనుక్కుని తరువాత పూలు తీసుకొని ఇంటికి పోదాం..." అంది శ్రీలత.

"ఇంటి దగ్గర కంగారుపడతారే..."

"నేను కనిపించానని సాయంకాలం వస్తానని ఫోనుచేసి చెప్పు..."

వెంటనే సెల్ నుండి కాల్‌చేసి తండ్రికి చెప్పింది ప్రియ.

"మీ ఆయన నీతో రాలేదా?"

"లేదు... అమ్మా నాన్నల్ని చూడాలంటే పంపించాడు. తను శుక్రవారం బయలుదేరి వస్తాడు. ఇద్దరం తిరిగి ఆదివారం వెళ్లిపోతాం..."

"ఎలా ఉంది సంసారజీవితం?" నవ్వింది శ్రీలత.

"తినబోతూ రుచెందుకు అడగడం..." అని, తనూ నవ్వేసింది ప్రియ.

మాటల్లోనే కనకమహాలక్ష్మి గుడి చేరుకుని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

"స్వెట్టర్ మీ అన్నయ్యకేనా?" ఓ షాపులోకి ప్రవేశించాక అడిగింది ప్రియ.

"అవును..."

"మీ అన్నయ్య చామనఛాయ. క్రీం కలర్ బాడీకి చింతపిక్క రంగు డిజైన్ బాగుంటుంది. మంచి పర్సనాలిటీకి బ్రైట్ కలర్ నప్పుతుంది." ఆ షాపులోని రంగురంగుల ఊలుదారాన్ని చూస్తూ చెప్పింది.

ఆమెని ఓ క్షణం పాటు వారగా చూసి తల తిప్పుకుంది శ్రీలత.

కాలేజీలో చదువుతున్నప్పుడు తరచుగా ఇంటికొచ్చేది ప్రియ. అన్న ప్రవీణ్‌తో గంటల తరబడి మాట్లాడేది.

చాలీ చాలని పెన్షన్‌తో కుటుంబం నెట్టుకొస్తున్నాడు తండ్రి. పిల్లల్ని పెద్ద చదువులు చదివించే స్థితిమంతుడు కాదాయన. అందుచేతనే డిగ్రీ చివరి సంవత్సరం పరీక్ష రాయకుండానే ఆర్మీకి సెలెక్ట్‌అయ్యాడు ప్రవీణ్.

ప్రియ మనసులోని ఆలోచన శ్రీలతకి తెలుసు. తనకోసం వచ్చినట్టు అన్నయ్యని చూడడానికి వస్తోందని ఎప్పుడో గ్రహించింది. కాని పరిస్థితులు మరోలా ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ భర్తగా దొరికాడు ప్రియకి. చీకూ చింతా లేని జీవితం ఆమెకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు కాస్త ఒళ్లుచేసి మరింత అందంగా తయారైంది. ముఖంలో అదోరకమైన పెద్దరికం వచ్చి చేరింది.

ఆమె చెప్పిన రంగు ఊలు తీసుకుంది శ్రీలత. ఎంత చెప్పినా వినకుండా బిల్లు తను చెల్లించి బయటకొచ్చాక అంది ప్రియ.

"స్వెటర్ అల్లి నా తరుపు బహుమతిగా మీ అన్నయ్యకు ఇవ్వు. ఆర్మీ జవాను కదా... మీసాలు పెంచి ఉంటాడు ఏం?"

చిరుకోపంతో చూసింది శ్రీలత. ఈసారి బిగ్గరగా నవ్వింది ప్రియ.

"ఏమయింది?" అయోమయంగా అడిగింది శ్రీలత.

"మీసాలు పెంచిన ఆర్మీ జవాను..."

"నోర్మూసుకో..."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kshaminchu+Nestama**

* * *